మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL



ప్రచురణ: అనంతపురం సంపుటి:13 సంచిక : 207 శనివారం 20.01.2024 పేజీలు 4 వేల 2.00 సర్క్యులేటెడ్ బై . విజయవాడ. అనంతపురం. కర్నూలు. కడప. సత్యసాయి. అన్నమయ్య రాయచోటి. చిత్తూరు. తిరుపతి. నంద్యాల.

# చంద్రబాబుకు దళితులంటే పడదు

చరిత్రను

వక్రీకరిస్తున్న పెత్తందారీ

పత్రికలు

దళిత సంక్షేమాన్ని వ్యతిరేకించడం

అంటే అంటరానితనమే

స్టాచే ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే

విజయవాడ గుర్తుకు వస్తుంది

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

సభలో సిఎం జగన్

విజయవాడ,జనవరి19(మరో ఉదయం):



పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని.. ఎల్లో మీడియాను చూస్తే పాత్రికేయం ఏ స్థాయికి దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో మాట్లాడుతూ, పేదవాడి పిల్లలు ఎప్పటికీ పనివాళ్లుగా ఉండిపోవాలా? అంటూ ప్రశ్నించారు. పేదలు చదివే ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకోకపోవడం అంటరానితనమే. పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడం కూడా అంటరానితనమే. పేదపిల్లలకు ట్యాబ్‌లు ఇస్తుంటే కుట్రపూరిత వార్తలు రాయడం అంటరానితనమే. దళితులకు చంద్రబాబు సెంటు భూమి కూడా ఇచ్చింది లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదు. మన ప్రభుత్వం బడుల రూపురేఖలు మారిస్తే పెత్తందారులకు నచ్చడం లేదు. అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదని సీఎం జగన్ దుయ్యబట్టారు. పెత్తందారులకు దళితులంటే చులకన. పెత్తందారీ పార్టీలకు, పెత్తందారి నేతలకు పేదలు అవసరం లేదు. రియల్ ఎస్టేట్ రాజధాని కోసం పేదల భూములు లాక్కున్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే పెత్తందారుల లక్ష్యం. గతంలో చంద్రబాబు ఎందుకు బటన్ నొక్కలేకపోయారు. చంద్రబాబు ఎందుకు సామాజిక న్యాయం అమలు చేయలేకపోయారని అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా అని, అలాగే స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే విజయవాడ గుర్తుకు వస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మరణం లేని మహానీయుడు విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేశామన్నారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. మన అడుగుల్లో, మన బతుకుల్లో, మన భావాల్లోనూ ఆయన ఎప్పటికీ కనిపిస్తూనే ఉంటాడని అన్నారు. దేశంలో కుల అహంకారం మీద, పెత్తందారీ వ్యవస్థ మీద, వ్యవస్థల దుర్మార్గలపై పోరాటాలకు అంబేద్కర్ స్ఫూర్తినిస్తూనే ఉంటాడని అన్నారు. ఈ విగ్రహం చూసినపుడల్లా...పేదలు, మహిళల హక్కులు, ప్రాథమిక హక్కులకు, సమానత్వ ఉద్యమాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. అంబేద్కర్ సమసమాజ భావాలకు నిలువెత్తు రూపమన్నారు. గొంతు వినిపించలేని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయడానికి కారణం అంబేద్కరేనని జగన్ అన్నారు. అణుగారిన వర్గాలకు ఈ విగ్రహం శక్తినిస్తుందని, అండగా నిలుస్తుందన్నారు. ఎంతమందిని రాజ్యసభకు పంపితే అందులో సగం మంది ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే ఉన్నారని సీఎం జగన్ తెలిపారు. 13 జిల్లాల జడ్పీ ఛైర్మన్లలో బలహీన వర్గాలకు చెందిన 9 మందికి పదవులు ఇచ్చామన్నారు. ఇలాంటి సామాజిక న్యాయం, మన ప్రభుత్వం తప్పా...ఎక్కడైనా చూశారా అని సీఎం జగన్ ప్రశ్నించారు. దళిత, బలహీన వర్గాలపై చంద్రబాబుకు ప్రేమే లేదని, దళితులంటే చంద్రబాబుకు నచ్చరని అన్నారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు అని జగన్ విమర్శించారు. పెత్తందారి పార్టీలకు, పెత్తందారి నేతలకు పేదల సంక్షేమం పట్టదన్నారు. పేదలకు అండగా ఉండాలని...ఈ పెత్తందారి పార్టీలకు ఎందుకు ఆలోచన రాదని ప్రశ్నించారు. దళితులకు చంద్రబాబు నాయుడు సెంటు భూమి ఇవ్వలేదని, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. సామాజిక చైతన్యాలవాడగా విజయవాడ కనిపిస్తోందన్నారు ముఖ్యమంత్రి జగన్. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా గుర్తుకు వస్తుందని, ఇక నుంచి స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తుకు వస్తుందన్నారు.

# జగన్ విశ్వసనీయత పెద్ద ఫార్స్

తిరుపతి జిల్లా వెంకటగిరిలో

రా కదలిరా సభ

సీఎం జగన్ పై ధ్వజమెత్తిన చంద్రబాబు

ఏం చేశాడని విశ్వసనీయత గురించి

మాట్లాడుతున్నాడని విమర్శలు

క్లబ్బు డ్యాన్సర్లు కూడా సంక్షేమం గురించి

మాట్లాడుతున్నారని వ్యంగ్యం

తిరుపతి జిల్లా మరో ఉదయం

వెంకటగిరిలో నిర్వహించిన 'రా కదలిరా' సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శిశుపాలుడు 100 తప్పులు చేస్తే జగన్ 1000 తప్పులు చేశాడని మండిపడ్డారు. జగన్ విశ్వసనీయత పెద్ద ఫార్స్ అని విమర్శించారు. హోదా తెచ్చాడా, సీపీఎస్ రద్దు చేశాడా, మద్యపాన నిషేధం చేశాడా... ఏం చేశాడని విశ్వసనీయత గురించి చెప్పుకుంటున్నాడు? అని నిలదీశారు. ఎర్రచందనం స్మగ్లర్ లకు అసెంబ్లీ టిక్కెట్లా? ప్రజలు ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు. దొంగ ఓట్ల అక్రమాలకు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.



3 లో

# అయోధ్య కోసం 22న సెలవు ఇవ్వాలి

## అక్షింతల్లో రకాలు ఉండవని బండి వ్యాఖ్య

కరీంనగర్,జనవరి19(మరో ఉదయం):

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సూచించారు. అయోధ్య రామాలయ ప్రతిష్ట కోసం సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు. అక్షింతల్లో రకాలు వుండవని, రేషన్ బియ్యం అని వక్రీకరించడం తగదని హితవుపలికారు. దైవ కార్యాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కోరితే బాసుమతి బియ్యం పంపుతామని బండి సంజయ్ అన్నారు.



# కేసీఆర్‌ను ఆహ్వానించిన శ్రీరామ జన్మభూమి ట్రస్ట్

హైదరాబాద్ : మరో ఉదయం

ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే రామమందిరం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తరఫున ఆహ్వానం పంపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలకు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రముఖులందరిని ట్రస్ట్ ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే.దీంట్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు కూడా ఆహ్వానపత్రం పంపించారు. అయితే, ఆయనకు ఇటీవలే తుంటి ఎముక ఆపరేషన్ జరిగినందున కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



# చిన్నతనంలో నేనూ ఇంటికోసం కలకన్నాను

ఒక్కసారిగా ఉద్వేగానికి

గురైన ప్రధాని

పిఎం ఆవాసయోజన్

ప్రారంభంలో మోడీ

22న ఇళ్లల్లో రామజ్యోతిని

వెలిగించాలని పిలుపు

షోలాపూర్,జనవరి19(మరో ఉదయం):

చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఓ ఇల్లు కావాలని ఆలోచించా..కానీ అవకాశం రాలేదు... అంటూ ప్రధాని మోడీ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం మహారాష్ట్రలో పర్యటించారు. షోలాపూర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ పథకం కింద పేద ప్రజలకు ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సొసైటీని ప్రారంభించాం. దీనిపై 2014లో నేను హామీ ఇచ్చా. ఆ వాగ్దానం నెరవేరడం, దాన్ని చూడటానికి రావడం.. ఇవన్నీ పరిపూర్ణ క్షణాలు. ఈ ఇళ్లను చూడగానే బాల్యం గుర్తొచ్చింది. చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తే ఎలా ఉండేదో అని ఆలోచించా అంటూ గద్గద స్వరంతో మాట్లాడారు. కన్నీళ్లను దిగమింగుకుని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం గురించి ఆయన ప్రస్తావించారు. ఆ మహోన్నత ఘట్టాన్ని పురస్కరించుకుని 22వ తేదీన ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో రామజ్యోతి వెలిగించాలని మరోసారి పిలుపునిచ్చారు. శ్రీరాముడి నిజాయతీని మా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంది. మన విలువలు, కట్టుబాట్లను గౌరవించాలని ఆ భగవంతుడు బోధించాడు. అదే బాటలో నడుస్తూ పేదల సంక్షేమం, వారి సాధికారత కోసం మేం పనిచేస్తున్నాం అని ప్రధాని తెలిపారు. ప్రజల కలలే తమ ప్రభుత్వ హామీలని మోదీ అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమ పథకాలు అందరికీ చేరువకాకపోవడంతో 'గరీబీ హఠావో' కేవలం నినాదంగా మిగిలిపోయిందని ప్రతిపక్షాలను విమర్శించారు. తమ పాలనలో చిట్టచివరి వ్యక్తికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.



మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## జగమంతా రామమయం !

అంతా రామమయం..జగమంతా రామమయం అన్నట్లుగా ఇప్పుడు దేశమంతా రామనామంతో మార్మోగు తోంది. దేశమే కాదు..ప్రపంచమంతా అయోధ్యవైపు ఆసక్తిగా చూస్తోంది. రామాలయ ప్రాణప్రతిష్ట కోసం రామకోటి.. కోటానుకోట్ల జనకోటి ఎదురుచూస్తోంది. ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తోంది. ఈ నెల22న జరిగే ప్రాణప్రతిష్టలో అత్యంత కీలకమైన రామ్‌లల్లా విగ్రహం గర్భగుడికి చేరిన ఘట్టం అత్యంత భక్తిశ్రద్ధల తో చేపట్టారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అయోధ్య అక్షితలు ఊరూరా చేరుతున్నాయి. ప్రజలంతా ఉజ్వల ఘట్టం కోసం ఎదురు చూస్తున్నారు. తమ జీవితకాలంలో ఇలాంటి ఘట్టాన్ని చూస్తామని ఊహించలేదని పరవశించి పోతున్నారు. అయోధ్య ఇప్పుడు ప్రపంచ ఆధ్యాత్మిక నగరిగా విలసిల్లనుంది. ఈ ఆలయ ప్రతిష్ఠలో ఇప్పుడన్నీ విశేషాలే. వెయ్యేళ్లయినా చెక్కుచెదరని విధంగా ఇనుము, సిమెంట్ లేకుండా ఆలయ నిర్మాణం జరిగితే..ఆలయ నిర్మాణంలో దేశంలోని ప్రముఖ ప్రదేశాల మట్టి, నదులు, సముద్రాల నీటిని ఉపయోగించారు. నేపాల్ సాలిగ్రామ శిలను బాలరాముడి విగ్రహం కోసం ఉపయోగించారు. ద్వారాలను హైదరాబాద్ నుంచి తెప్పించారు. గంటలను తమిళనాడు నుంచి రప్పించారు. తిరుమల శ్రీవారి చెంత నుంచి లడ్డూ ప్రసాదాలు వస్తున్నాయి. ఇలా దేశం యావత్తూ ఏదో విదంగా అయోధ్య రామాలయంలో అనుబంధం పొందేలా ఆలయ నిర్మాణం జరుపుకోవడం విశేషం. ఈ క్రమంలో ఈ నెల22న ప్రాణప్రతిష్ట తరవాత అయోధ్య ఇక భక్తులతో కిటకిటలాడనుంది. 22న జరిగే కార్యక్రమానికి సామాన్యభక్తులు రావద్దని ట్రస్ట్ సభ్యులు ఇప్పటికే విన్నవించుకున్నారు. అయోధ్యలో మరో అపూర్వ ఘట్టంగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కావడం..విమానాల రాకపోకలు ప్రారంభం కావడంతో ప్రజలు సులువుగా అయోధ్యకు వెళ్లే అవకాశం దక్కనుంది. గురువారమే అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామమందిరం గర్భగుడి వద్దకు రామ్ లల్లా చేరుకున్నారు. నేపాల్ లోని కాళీనది నుంచి తీసుకొచ్చిన సాలిగ్రామ శిలతో తయారు చేసిన 51 అంగుళాల విగ్రహాన్ని గుడిలోకి చేర్చిన అనంతరం ఆలయాన్ని శుద్ధి చేసే పక్రియ చేపట్టారు. జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా ఆలయంలో స్వామికి కుంకుమార్చన జరగనుంది. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టలో చేసే పవిత్ర కార్యక్రమంలో భాగంగా తెల్లవారు జామున స్థానిక మహిళలు మహా కలశ యాత్ర చేపట్టారు. ఆ తర్వాత పూజలు చేసి రామాలయ ప్రాంగణం లోకి రామ్ లల్లా విగ్రహాన్ని తీసుకుని వెళ్లారు. ఈ రామ్ లల్లా విగ్రహం దాదాపు 200 కిలోల బరువు ఉంటుందని చెబుతున్నారు. విగ్రహాన్ని గర్భగుడిలోకి తీసుకెళ్లే ముందు యాగమండపం లోని 16 స్తంభాలు, నాలుగు ద్వారాలకు పూజలు చేశారు. ప్రధాన ఆలయంలోని 16 స్తంభాలు 16 దేవుళ్లకు చిహ్నాలు అని చెప్పారు. మండపం నాలుగు ద్వారాలు నాలుగు వేదాలను సూచిస్తున్నాయి. ప్రధాన ద్వారం వద్ద ఉన్న ఇద్దరు ద్వారపాలకులు నాలుగు వేదాలలోని రెండు శాఖలకు ప్రతినిధులుగా పేర్కొన్నారు. సుమారు 500 సంవత్సరాల పోరాటం తర్వాత శ్రీ రామ జన్మభూమికి విముక్తి లభించిందన్న సంగతి తెలిసిందే. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం నియమ నిబంధనల ప్రకారం నిర్వహిస్తారు. దేశ, విదేశాల నుంచి వేలాది మంది అతిథులు దీనిని తిలకించనున్నారు. మొదటి రోజు అంటే జనవరి 22న అందరినీ రాముడి గర్భగుడిలోకి అనుమతించనప్పటికీ, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం తర్వాత భక్తు ల దర్శనం కోసం గర్భాలయం తెరచి ఉంచుతారు. ఐదు శతాబ్దాల కల సాకారం కానుండడంతో రామభక్తులు పలు రకాలుగా రామయ్య మీద తమ భక్తి శ్రద్ధలను ప్రదర్శిస్తున్నారు. కొందరు వజ్రాల నగలు సమర్పిస్తే.. మరికొందరు భారీగా

ప్రసాదాలను సమర్పిస్తున్నారు.. శ్రీరాముడు అత్తారిల్లు నుంచి భారీగా కానుకలను ఇప్పటికే అందుకున్నారు. శ్రీరామచంద్రుడికి నగలు నాణెళిలు కంటే.. తులసి అత్యంత పీతిప్రాత్రం. ఓ భక్తుడు.. రామయ్యను సేవించ డానికి ఏకంగా తులసి వనాన్ని సృష్టించాడు. బెంగుళూరు నగరానికి చెందిన ఒక భక్తుడు శ్రీరాముడిని తులసితో పూజించడానికి ఏకంగా తులసి వనాన్ని రెడీ చేశాడు. అయోధ్య సమీపంలో సుమారు 60 కిలోమీటర్ల దూరంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి తులసి మొక్కలను పెంచుతున్నాడు. గుజరాత్‌లోని తులసి అడవుల నుంచి కృష్ణతులసి విత్తనాలను తీసుకొచ్చి నాటారు. ప్రస్తుతం తులసి మొక్కలు పెరగడంతో బాల రామయ్య ప్రతిష్టాపన సమయంలో తులసి మాలను సమర్పించాలని నిర్ణయించారు. మొత్తంగా ఆధ్మాత్మిక విశ్వనగరి అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అత్యద్భుత నిర్మాణ శైలితో..అయోధ్య రామమందిరం ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. ప్రాణప్రతిష్ఠ కర్మకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నియమ నిష్టలతో దీక్ష చేస్తున్నారు.ప్రాణప్రతిష్టకు ఆతిథ్యం ఇవ్వడానికి అవసరమైన నియమాలపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో ప్రధాని కొబ్బరి నీళ్లు మాత్రమే తాగుతూ, నేలపై దుప్పటి కప్పుకుని నిద్రపోతున్నారు. ప్రధాని మోదీ గత వారం రోజుల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా పర్యటించారు. ఈ నేపథ్యంలోనే అయోధ్యలోని ప్రతి ఇంట్లో, ప్రతి దుకాణం లో ప్రతి చౌరస్తాలో రామనామం తాండవమాడుతోంది. రామ్‌ఘాట్ నుండి అయోధ్యలోకి ప్రవేశి స్తున్నప్పుడు అక్కడ ఏర్పాటు చేసిన ఒక హోర్డింగ్ దీపావళి వేడుకలను గుర్తుచేసేలా ఉంది. రామభజన, రామాయణానికి సంబంధించిన పాటలు వాడవాడలా ప్రతిధ్వనిస్తుండంతో రామభక్తులకు మరింత ఉత్సాహాన్ని అందిస్తున్నాయి. మరోవైపు అయోధ్యకు దేశ విదేశాల నుంచి భక్తులు, సాధుసంతులు చేరుకుంటున్నారు. ఇకపోతే రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అరుదైన కానుకగా చేనేత మగ్గం పై బంగారు పట్టుచీరను సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు సిద్దం చేశాడు. సీతారాములకు సిరిసిల్ల బంగారు పట్టు చీర.. ప్రధాని మోడీ చేతుల మీదుగా అందిస్తానని తెలిపారు. రామయ్య కోసం తిరుమల శ్రీవారి కూడా తన ప్రసాదాన్ని పంపిస్తున్నారు.దాదాపు 3 వేల కేజీల బరువు ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని విమానంలో అయోధ్యకు పంపేందుకు టీటీడీ ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. మొత్తంగా దేశం యావత్తూ ఈ క్రతువులో పాలుపంచుకోవడం మహద్భాగ్యంగా చూడాలి. రాముడి జన్మస్థానంలో ఆలయం నిర్మితం కావడం..మనమంతా చూసే భాగ్యం కలగడం ఈయేటిమేటి ఘట్టంగా చరిత్రలో నిలిచిపోనుంది.

## మోటార్లకు మీటర్లు బిగించే విధానం వద్దు




**రాయదుర్గం, జనవరి 19, మరో ఉదయం,**

ఇంటి కరెంట్ బిల్లుకు ఆధార్ కార్డు అనుసంధానంతో పంట మోటార్ విద్యుత్ బిల్లును అనుసంధానం చేయడానీ ఏపీ రైతు సంఘంగా వ్యతిరేకిస్తున్నాము రాయదుర్గం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టరు అనంతరం ఏ ఏ ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామి మాట్లాడుతూ. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రక రకాల పేర్లతో కర్రెంట్ బిల్లులు అమాంతం పెంచేస్తూ ఇటు ప్రజలను అటు రైతులను బెంబేలెత్తిస్తున్నారు అదేవిధంగా ఇప్పుడు ఇంటి కరెంట్ బిల్లుకు ఆధార్ కార్డు అనుసంధానంతో విద్యుత్ పంట మోటర్ల విద్యుత్ వినియోగాన్ని కూడా అనుసంధానం చేస్తూ కరెంట్ బిల్లులు వేళల్లో రావడం జరుగుతుంది . రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి విద్యుత్ పంపు సెట్లు కు మోటర్లు బిగించే విధానం రద్దు చేయాలి ఉచిత విద్యుత్కు మంగళం పాడేందుకు ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది ఉచిత విద్యుత్ ఇచ్చేటప్పుడు ఇక మోటార్లకు మీటర్లు బిగించే విధానం ఎందుకు.రాబోయే రోజుల్లో రైతుకు ఈ విధానం వల్ల పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధానాలను తిరస్కరించాలి. ఇప్పటికే సర్ చార్జీలని. ట్రూ ఆప్ పేరుతో చార్జీలని ఇలా అనేక రకాలుగా విద్యుత్ బిల్లు వస్తే ఆ బిల్లులో రకరకాల పేరుతో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజానీకంపై అధిక భారాలు పడ్డాయి. ఇప్పుడేమో రైతుల పంట పొలాల మోటార్లకు మీటర్లు బిగించే విధానం. ఈ విధానాన్ని అనేకమంది రైతులుతిరస్కరించి. చాలా చోట్ల మీటర్లను పీకి వేయడం కూడా జరిగింది అయినా ప్రభుత్వం మాత్రం రైతుల్లో వ్యతిరేకత ఉన్నప్పటికీ ప్రభుత్వం బలవంతంగా ఈ విధానాన్ని అమలుచేస్తోంది. ఇతర .మన రాష్ట్రంలో మాత్రం ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే.రైతు వినాశకర ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. అనిప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోవాలి .ప్రభుత్వ విధానాలు ఇదేవిధంగా అమలు చేస్తే రైతాంగాన్ని కలుపుకొని సమస్య పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. ఈ కార్యక్రమంలో. తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి .సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్ రైతు. సంఘం నాయకులు చిరంజీవి. పొన్నూరు స్వామి .సురేష్ బాబు. హనుమంతు .మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## కోడి కత్తి శీనుకి మద్దతు.

**రాయదుర్గం, జనవరి 19, మరో ఉదయం ,**

నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దళితులపై ఆరు వేలకుపైగా దాడులు జరిగాయని జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లీ ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా మరియు అయిదేళ్ల నుండి జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి శీనుకి మద్దతుగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై అడుగడుగునా దాడులు జరుగుతున్నాయన్నారు. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడని జగన్ ను నిలదీశారు. దాదాపుగా నాలుగు లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడంపై ఎస్సీ సెల్ మల్లీ మండిపడ్డారు. రాబోయే సాధారణ ఎన్నికలో దళితులు అందరూ ఐకమత్యంతో జగన్మోహన్ రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని ఈ సందర్భంగా మల్లీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి హెచ్.ఆనంద్, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ఈనాయత్, నాగరాజు, ఆటో మల్లేష్, పై తోట సిద్ధన్న, బేకరి తిప్పేస్వామి, జమేల్ ఖాన్, యాలపుల వేంకటేశులు, ఎటూరి కుమార్,ధనర్జున, కరెన్నా,నాయకుల తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**యాడికి,జనవరి 19,మరో ఉదయం:**

మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో శ్రీ విశాలాక్షి ఖాదీ సిల్్వ గ్రామీణ సంస్థ ,శ్రీ వివేకానంద హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆస్పత్రి అనంతపురం వారిచే నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి మండల ప్రజలు దాదాపు 150 మంది పాల్గొన్నారు, వీరందరికీ వైద్య సిబ్బంది బిపి, షుగర్,ఈసీజీ, 2డి ఎకో, మొదలు పరీక్షలను నిర్వహించి తగు సూచనలు చేశారు, వీరిలో 16 మందిని గుండె సమస్యతో బాధపడుతున్న వారిని హాస్పిటల్ వాహనంలో అనంతపురం సవేరా ఆస్పత్రికి తీసుకుని వెళ్లి మెరుగైన వైద్య చికిత్సలు చేయిస్తామని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన విశాలాక్షి గ్రూప్స్ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి మరియు శ్రీ వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ రంగారెడ్డిని మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ప్రతాపరెడ్డి, గుండా ఓబులేసు, మురళి, కుండా లక్ష్మీనారాయణ, ఉడుముల వెంకటరాముడు, విశాలాక్షి సేవా సంస్థ సభ్యులు, మహేష్ రామాంజనేయులు గంగ శేఖర్ రెడ్డి శ్రీనివాసులు లక్ష్మయ్య రాంబాబు రాముని అమర్నాథ్ ప్రజలు పాల్గొన్నారు






## వై యస్ ఆర్ సీపీ తీర్థం పుచ్చుకున్న టీ డీ పీ నాయకులు

**రాయదుర్గం, జనవరి 19, మరో ఉదయం,ద**

టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, వైయస్సార్సీపి అనంతపురం జిల్లా అధ్యక్షులు పైల నరసింహ రెడ్డి,ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు. ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురు తీర్థం పుచ్చుకున్నారు. రాయదుర్గం మండలంలోని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో చదం గొల్లల దొడ్డి గ్రామానికి చెందిన తెలుగుదేశంకి చెందిన దాదాపుగా 10 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి మెట్టు గోవింద రెడ్డి వైఎస్సార్ సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## గ్రామం లో ప్రతి ఇంటికి శ్రీ రాముని జెండా.

**రాయదుర్గం , జనవరి 19, మరో ఉదయం,**

ఈ నెల 22వ తారీఖున శ్రీరామ జన్మభూమి అయిన అయోధ్యలో మర్యాద పురుషోత్తముడు శ్రీరాముని దేవస్థానం ప్రారంభోత్సవం సందర్భంగా పల్లెపల్లి రెడ్డి సంఘం తరపున సామాజిక కార్యకర్త అడ్వకేట్ గౌని ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పల్లేపల్లి గ్రామంలో శ్రీరాముడు మరియు అయోధ్య దేవాలయం మరియు జై శ్రీరామ్ నినాదం ఉండే జెండాలను దాదాపు 600 ఇళ్లకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు బారి సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. పార్టీలకతీతంగా, కులాలకతీతంగా ప్రాంతాలకతీతంగా హిందూ సోదర సోదరీమణులందరూ ఏకమై ఈ కార్యక్రమాన్ని తన ఇంటి కార్యక్రమంగా భావించి దేశంలో అన్ని చోట్లా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటిల్ సదాశివరెడ్డి , నరేష్ కుమార్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , పాటిల్ సోమశేఖర్ రెడ్డి , రేకులకుంట సత్యనారాయణ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, వాల్మీకి చౌడేష్, తలారి శాంతి, కాపు దిలీప్ రెడ్డి యాదవ చిట్టెప్ప, హరిజన రాజు మరియు పల్లెపల్లి ప్రజలు పాల్గొని



## ఎస్సీ వర్గీకరణపై కమిటీ కేంద్రప్రభుత్వం నిర్ణయం

**న్యూఢిల్లీ,జనవరి19(మరో ఉదయం):**

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీకి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వం వహిస్తారు. కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. హోం, న్యాయ, గిరిజ, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులు సభ్యులుగా వ్యవహరిస్తారు. వర్గీకరణపై ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు గతంలోనే సుప్రీంకోర్టు అంగీకరించిన సంగతి తెలిసిందే. కమిటీ ఈ నెల 22న తొలిసారిగా భేటీ కానుంది. ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ మేరకు అడుగులు పడ్డాయి. కమిటీ వర్గీకరణపై సమగ్ర పరిశీలన జరుపనుంది.

# యాడికి లో విశ్వకవి యోగివేమన జయంతి

**యాడికి, జనవరి 19,మరో ఉదయం:**

యాడికి పట్టణంలో రెడ్డి సేవా కార్యాలయంలో శుక్రవారం విశ్వకవి యోగివేమన జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా మహానందారెడ్డి మాట్లాడుతు15వ శతాబ్దంలో 5 వేలకు రచనలతో, పద్యాలతో పామరులను సైతం ఆలోచింపజేసిన విశ్వ కవి, ప్రజా కవి యోగి వేమన అని తెలిపారు.అనంతరం యాడికి గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు .ఆ తర్వాత చవ్వా ఆదినారాయణ రెడ్డి వృద్ధాశ్రమంలో పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ముని రెడ్డి ,హనుమంత రెడ్డి, యుగంధర్ రెడ్డి, యతీష్ రెడ్డి పాల్గొన్నారు.






# గ్రామాలలో మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి పర్యటన

**యాడికి ,జనవరి 19, మరో ఉదయం :**

మండలంలోని లక్ష్మంపల్లి, కేశవరాయని పేట గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి పర్యటించారు. గ్రామాల్లోని నాయకుల ఇళ్లకు వెళ్లి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. గ్రామ సమస్యలు ఉంటే తెలపాలని వాటిని పరిష్కారం చేస్తామన్నారు. జేసీ అస్మిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగయ్య, గంగిరెడ్డి రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, శ్యాంసుందర్, సూర్యనారాయణ రెడ్డి, నగరూరు వెంకట్ నారాయణరెడ్డి,రాజా నారాయణరెడ్డి, మోపిరెడ్డి, భాస్కర్, హరినాథ్ రెడ్డి, కోడూరు నీలకంఠ రెడ్డి, హాజీ, వెంకటేష్, సుధాకర్ నాయుడు, బాలచంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,





# వచ్చే ఎన్నికల తరవాత జగన్ ఔట్

## కొడాలి నాని సహా అందరూ కనుమరుగే
## దొంగోట్ల నమోదులో ఫిర్యాదులు చేస్తూనే ఉంటాం
## టిడిపి నేత బోండా ఉమ ఆరోపణలు

**అమరావతి,జనవరి19(మరో ఉదయం):**

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సహా కొడాలి నాని వంటి వారు కూడా వచ్చే ఎన్నికల తరవాత కనుమరుగై పోతారని వైసీపీపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రానున్నది టిడిపి ప్రభుత్వం అని, రాక్షస ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి, సజ్జల ఆదేశించారని తప్పులు చేసే అధికారులకు ఐఏఎస్ అధికారి గిరీశాకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఎన్నికల అనంతరం జగన్ రెడ్డి దేశం విడిచి పోతారని.. అతన్ని నమ్ముకొని తప్పులు చేసే అధికారులు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి పాలన ఉండేది కేవలం 83 రోజులే అని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఆదుకుంటాం.... రక్షిస్తామన్న ఏ నాయకుడు కనిపించడనే వాస్తవం అధికారులు గ్రహిస్తే మంచిదని ఆయన హితవుపలికారు. తిరుపతి ఉపఎన్నికలో ఆర్వోగా నాడు చేసిన తప్పులకు, నేడు కలెక్టర్‌గా ఉన్న గిరీశా సస్పెండ్ అయ్యారన్నారు. అతనితో పాటు మంత్రిపెద్దిరెడ్డి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను కూడా ఎన్నికల సంఘం శిక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రి, ఇద్దరు ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వెంటనే విచారణ చేపట్టాలని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామన్నారు. గిరీశాను సస్పెండ్ చేసినట్టే ప్రతాపరెడ్డి, రిష్వంత్ రెడ్డి, హరినారాయణ, పరమేశ్వర్ రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. ఎవరి ఆదేశాలతో దొంగ ఓట్లు సృష్టిస్తున్నారో, అర్హుల ఓట్లు తొలగిస్తున్నారో, ఇష్టానుసారం ఫామ్-7లు ఎందుకు దుర్వినియోగం చేస్తున్నా రో అన్ని ఆధారాలు సేకరిస్తున్నామని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు తప్పులు చేస్తున్న అధికా రులపై ఫిర్యాదు చేస్తూనే ఉంటామన్నారు. సీఐలు, డీఎస్పీలు, ఆర్డీవోలు, ఎస్పీలు, కలెక్టర్లుగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని టీడీపీ నేత హెచ్చరించారు. కొడాలి నానీ వేస్ట్ ఫెలో అని.. అహంకారపు పొరలు కమ్మి టీడీపీ సభకు వచ్చిన జనం నానీకి కనిపించడం లేదని మండిపడ్డారు. రా.. కదలిరా సభకు వచ్చిన లక్షమందికి పైగా జనాన్ని చూసి కొడాలినానీ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారన్నారు. 83 రోజుల తర్వాత జగన్ రెడ్డి, సజ్జల, పెద్దిరెడ్డి సహా ఎవరూ కనిపించరని బోండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యలు చేశారు.

మొదటిపేజీ తరువాయి

# జగన్ విశ్వసనీయత పెద్ద ఫార్స్

**నేడు అన్నీ పోయాయి!**

చెన్నైతో తిరుపతి, నెల్లూరుని లింక్ చేసి హబ్ గా చేయాలనుకున్నాం. వీటిని కనెక్ట్ చేస్తూ రోడ్లని వేశాం. తిరుపతిని ఎలక్ట్రానిక్ హబ్ గా చేశాం. సెల్ కాన్, కార్బన్, డెక్కన్ వంటి అనేక కంపెనీలు తిరుపతికి తెచ్చాం. అక్కడ కంపెనీల్లో పని చేయించుకునేందుకు వెంకటగిరి నుంచి యువతను బస్సులో తీసుకువెళ్లుతున్నారు. హీరో మోటార్స్, అపోలో టైర్లు, రిపబ్లిక్ ఫోర్స్ తో శ్రీ సిటీలో పెట్టి యువతకు ఉద్యోగాలు ఇచ్చాం. దేశంలోనే మంచి సంస్థలను తీసుకువచ్చాం. కాని నేడు అన్నీ పోయాయి.

**టీడీఆర్ బాండ్ల అవినీతిని వెలికితీస్తాం**

తిరుమల భక్తుల కోసం రూ.630 కోట్లతో గరుడ వారధి తీసుకువస్తే జగన్ గంజాయి తెచ్చారు. మనం ఒక టెంపుల్ సిటీగా ప్రమోట్ చేస్తే జగన్ దొంగ ఓట్ల సంస్కృతి తెచ్చారు. నాడు రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తే జగన్ 24 శాతం నిరుద్యోగం పెంచారు. జాబ్ క్యాలెండర్ వచ్చిందా? మనం దక్షిణ కొరియా ప్రభుత్వంతో మాట్లాడి కియా లాంటి కారు పరిశ్రమను తీసుకువస్తే జగన్ మాత్రం అమర్ రాజాను తరిమేశారు. టీడీఆర్ బాండ్స్ లో రూ.25 వేల కోట్ల అక్రమాలు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వస్తే ఎంక్వైరీ వేసి తప్పు చేసిన వాళ్లందరిని శిక్షిస్తాం.

**రెడ్ శాండల్ స్మగ్లర్లకు రెడ్ కార్పెట్టా?**

ఎర్రచందనం వైసీపీ నాయకులకు ఆర్థిక వనరుగా మారింది. ఎర్రచందనం స్మగ్లర్లకు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. రూ.7,500 కోట్లు దోపిడీ చేశారు. నాడు మేం ఎర్రచందనాన్ని ఉక్కుపాదంతో అణచివేశాం. నేడు సాక్షాత్తు స్మగ్లర్ కే చిత్తూరు ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారు. ఆయనకు అపచారం చేస్తే ఆ దేవుడు మిమ్మల్ని వదలిపెట్టరు. కొండపై అన్నదానం బాగుందా? ఎన్టీఆర్ అన్నదానాన్ని ప్రారంభించారు.

**దొంగ ఓట్లకు పాల్పడిన అధికారులకు శిక్షలు తప్పవు**

ఏ పాలకుడైనా అభివృద్ధి చూసి ఓట్లు అడుగుతారు. కాని ఈ దుర్మార్గుడు మాత్రం ఓట్ల విధ్వంసం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో లక్షా 15వేల దొంగ ఓట్లు చేర్చారు. దానికి జగన్ వత్తాసు పలుకుతున్నారు. దొంగ ఓట్లకు పాల్పడుతున్న అధికారులకు శిక్షలు పడుతున్నాయి. కోర్టులో కేసును వెనక్కి తీసుకోమని ఇప్పుడు పనబాక లక్ష్మి ఇంటికి అధికారులు క్యూలు కడుతున్నారు. కేసు వెనక్కి తీసుకునే పరిస్థితి లేదు. మిమ్మల్ని బోన్ ఎక్కించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. దొంగ ఓట్లతో మనుషులు బ్రతికి ఉండగానే చంపేస్తున్నారు. ఇటువంటి దుర్మార్గులకు శిక్షలు తప్పవు.

**ఒక్క ఛాన్స్ అంటే నమ్మి మోసపోయాం**

జగనన్న బాణం రివర్స్ అయింది. కారణమేంటి? ఇదేనా విశ్వసనీయత? జగన్ రెడ్డి విశ్వసనీయత ఎలాంటిదంటే... 29 మంది దళిత ఎమ్మెల్యేలను మార్చాడు. మోసం చేసి ఓట్లు వేయించుకుని మరోసారి రాజకీయ కుట్రకు తెరలేపాడు. మోసం చేసి ఓట్లు వేయించుకోవాలని అనుకుంటున్నాడు. కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టినా.. దాని వెనుకటి గుణములు మరచిపోదు. ఫ్యాక్షనిస్టు, నేరస్తుడు, మానసిక రోగి అని తెలిసినా.. నెత్తిన చెయ్యి పెట్టి ఒక్క ఛాన్స్ అనగానే ఐస్ అయిపోయి ఓట్లేశాం. చివరికి అందరం నష్టపోయాం.

క్లబ్బు డ్యాన్సర్లు కూడా మహిళా సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు!

వెంకటగిరికి వచ్చిన కొత్త బిచ్చగాడు... పెన్నా నదిలో ఇసుక వదలడు. తెల్ల రాయి వదలడు. మొలకలకొండలో కొండలు తవ్వేశాడు. భూములు కబ్జాలు చేస్తున్నాడు. ఇసుక, మద్యం, గంజాయి, క్రికెట్ బెట్టింగుల్లో కలివేటి సిద్ధహస్తుడు. జగన్ రెడ్డి స్ఫూర్తితో స్థానిక ఎమ్మెల్యే అంతకు మించి అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. గూడూరులో ఎమ్మెల్యే వర ప్రసాద్ ఇసుక, సిలికా దోపిడీ తేల్చాలంటే పుస్తకాలు సరిపోవు. క్లబ్బు డాన్సర్లు కూడా మహిళా సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు.

**ఇతనొక మంత్రి!**

కోర్టుల్లోని సాక్ష్యాలు కూడా కొట్టేసే కాకాణి ఒక మంత్రి. మద్యం, గ్రావెల్ దోపిడీతో జిల్లాను సైతం కొనేసే స్థాయిలో వెనకేసుకున్నాడు. మైనింగ్ పుడింగి దోపిడీకి రాష్ట్రంలోని మైన్స్ అన్నీ బెంబేలెత్తుతున్నాయి. రేణిగుంటను కూతురికి, ఏర్పేడు తమ్ముడికి పంచేశారు. కాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ఆక్రమించుకున్నారు. ఏడు కొండల వాడిని సైతం దోచుకునే వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి. ఇంతటి దుర్మార్గులొస్తారని ఎప్పుడూ ఆలోచించలేదు. ప్రశాంతమైన చిత్తూరులో ఇలాంటి దుర్మార్గులు అధికారంలోకి రాకూడదు.

# వేములవాడకు పెరిగిన భక్తుల రద్దీ

**వేములవాడ,జనవరి19(మరో ఉదయం):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో భక్తులు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. మేడారం వెళ్లే భక్తులు ముందుగా రాజన్నకు మొక్కులు సమర్పిస్తారు. ఇక్కడ మొక్కులు తీర్చుకుని మేడారం బయలుదేరుతారు. ఈ క్రమంలో వేములవాడకు భక్తుల రాక పెరిగింది. వేకువజామునే భక్తులు స్నానాలు చేసి, రాజన్నకు ప్రీతికరమైన కోడెమొక్కును చెల్లించారు. పలువురు భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి, స్వామివారి దర్శనం చేసుకున్నారు. కాగా, గర్భాలయంలో ఆర్జిత సేవలు, అన్నపూజలను అధికారులు రద్దు చేశారు. స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతున్నది.

# మదర్సాలో ఘర్షణ..ఓ బాలుడు మృతి

**రంగారెడ్డి,జనవరి19(మరో ఉదయం):**

రంగారెడ్డి జిల్లా నార్సింగిలో విషాదం చోటుచేసుకున్నది. నార్సింగి అల్కాపురి కాలనీలో ఉన్న మదర్సాలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. దీంతో బాలుడు మృతిచెందాడు. బీహార్‌కు చెందిన 12 మంది విద్యార్థులు మదర్సాలో ఉంటున్నారు. గురువారం రాత్రి చిన్న వివాదంలో పన్నేండ్ల మహ్మద్ రకీమ్‌పై తోటి విద్యార్థులు దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో మదర్సా సిబ్బంది రకీమ్‌ను హుటాహుటిన గోల్కొండలోని దవాఖానకు తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు దశబ్దాల ఎమ్మార్పీఎస్ పోరాటం

## ఎస్సీ వర్గకరణకు మందకృష్ణ అలుపెరగని పోరు
## కమిటీ ఏర్పాటుతో సమస్యకు దక్కనున్న పరిష్కారం

**హైదరాబాద్,జనవరి19(మరో ఉదయం):**

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో కదలిక వచ్చింది. దీనిపై అధ్యయనంతో పాటు వివిధ వర్గాల అభిప్రాయాలు తీసుకునేందుకు కేంద్రం ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో ఐదుగురు సభ్యులు ఉంటారు. దీనికి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నాయకత్వంలో కమిటీ పనిచేయ నుంది. దీంతో దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని మందకృష్ణ మాదిగా అన్నారు. ఈ మేరకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ దీనిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం కమిటీ నియమిస్తున్నట్లుగా ప్రధాని మోదీ అదేశాలు ఇచ్చారు. ఇన్నాళ్లకు ఇప్పుడు కమిటీ ఏర్పాటు అయింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 ఏళ్లుగా ఈ వర్గీకరణ కోసం పోరాడుతోంది. దీన్ని మందక్రిష్ణ మాదిగ ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందని హైదరాబాద్ సభలో మోదీ హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించ డానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగలకు సాధికారత కల్పించడానికి ఓ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. మాదిగలు తెలుగు రాష్టాలైన్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని షెడ్యూల్డ్ కులాలలో (ఎస్సీ) ఎక్కువ భాగం ఉన్నారు. దీనివల్ల ఉద్యోగాలు సహా ఇతర విషయాల్లో రిజర్వేషన్లు, ఇతర బెనిఫిట్స్ తమకు అందడం లేదని వాదన వారిలో ఉంది. అందుకే ఎమ్మార్పీఎస్ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతోంది.రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసిన కేంద్రం అందులో పలు కీలకమైన శాఖలకు స్థానం కల్పించింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజిన శాఖ కార్యదర్శులను భాగం చేసింది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది. కేంద్ర ఆదేశాల మేరకు త్వరగా రిపోర్టు ఇవ్వడానికి సమాయత్తమైన కమిటీ.. ఈ నెల 22న తొలిసారిగా సమావేశం కానుంది. ప్రభుత్వానికి త్వరగా రిపోర్ట్ ఇవ్వడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో సబ్-కేటగిరైజేషన్ ప్రక్రియలో భాగంగా ఒక కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని నవంబరు 24నే కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఇతర సీనియర్ అధికారులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు.

# రామ పేరుతో ఉన్న రైల్వే స్టేషన్లకు మహర్దశ

## దేశవ్యాప్తంగా 343 స్టేషన్ల గుర్తింపు
## దీపాలతో అలంకరించనున్న రైల్వేశాఖ

**న్యూఢిల్లీ,జనవరి19(మరో ఉదయం):**

దేశంలో మరో మూడు రోజుల్లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానున్నది. కోట్లాది మంది భారతీయులు ఎన్నో ఏండ్లుగా ఎదురుస్తున్న అయోధ్య రామ మందిరం ఈనెల 22న ప్రారంభం కానున్నది. రాముల వారికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. ఈ చారిత్రక సన్నివేశంలో రైల్వే శాఖ కూడా భాగం పంచుకోనున్నది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా రామయ్య పేరుతో ఉన్న 343 రైల్వే స్టేషన్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. వివిధ రాష్ట్రాల్లో రాముని పేరుతో ఉన్న ఈ రైల్వే స్టేషన్లను విద్యుత్ దీపాలతో అలంకరించనున్నది. ఈ 343 స్టేషన్లలో ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో ఉన్నాయి. ఆంధ్రాలో 55 రైల్వేస్టేషన్లు ఉండగా, తమిళనాడులో 54 ఉన్నాయి. తర్వాతి స్థానంలో బీహార్ ఉన్నది. తెలంగాణలో రామగుండం, రామకృష్ణాపురం, రామన్నపేట, ఆంధప్రదేశ్‌లో రామచంద్రాపురం, రామాపురం, కర్ణాటకలో రామగిరి, రామనగరం, ఉత్తరప్రదేశ్‌లో రామచంద్రాపూర్, రామ్‌గంజ్, రామ్‌చౌరా రోడ్ ఇలా.. ఊరు పేరు చివర, ముందు రామ నామంతో ఉన్న రైల్వే స్టేషన్లను రైల్వేశాఖ సుందరీకరించనున్నది. ఈ నెల 22 రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా.. ఆస్తా స్పెషల్ పేరుతో దేశ నలు మూలల నుంచి ప్రత్యేక రైళ్లను నడుపనున్నది. ఆ తర్వాత వంద రోజులపాటు అయోధ్యకు వెళ్లాలనుకునే భక్తు కోసం వెయ్యి రైళ్లను నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. కాగా, ప్రత్యేక రైళ్లలో రానుపోను టికెట్లను ఒకేసారి బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రైళ్లు గమ్య స్థానం చేరేవరకు మధ్యలో ఎక్కడా ఆగకుండా వెళ్లనున్నాయి.

# కేస్లాపూర్‌లో సందడే సందడి

## నాగోబా జాతరకు సర్వం సిద్ధం

**ఆదిలాబాద్,జనవరి19(మరో ఉదయం):**

నాగోబా జాతర ప్రాంతంలో సందడి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధుల రాకపోకలు, పనులతో ఇక్కడంతా పండగ వాతావరణం నెలకొంది. కేస్లాపూర్‌లో ఈ నెల మెస్రం వంశీయులు నిర్వహించే మహాపూజలతో ప్రారంభం అయ్యాయి. నాగోబా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు హాజరవుతున్నారు. ప్రధానంగా గోండులు అత్యంత పవిత్రంగా భవించే జాతర కావడంతో ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తోంది. నాగోబా దర్శనం కోసం వచ్చే ప్రముఖులకు భక్తుల నుంచి ఇబ్బందులు ఎదురు కాకుండా చూస్తున్నారు. గిరిజనుల సంప్రదాయ సంస్కృతికి సంబంధించిన ఆటలపోటీల నిర్వహణపై శ్రద్ధ తీసుకున్నారు.నాగోబా ఆలయంతోపాటు అవసరం ఉన్న చోట్లల్లో ప్రత్యేక బ్యారికేడ్లను ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతొ జాతర సందడిగా మారింది. ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని స్థానిక నేతలు అన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. నాగోబా జాతర ఉత్సవాలు నిర్వహణతోపాటు చేపట్టే అభివృద్ధికి నిధులు మంజురు చేసిందన్నారు. సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా పండుగలను జరుపుకో వాలన్నారు. మెస్రం వంశీయులు నిర్వహించే ప్రత్యేక పూజలతోపాటు వారి సంప్రదాయాలు చాలా బాగున్నాయన్నారు. ఆదివాసీ గిరిజనులు తమ సంస్కృతిని ఇలాగే ముందుకు తీసుకుపోవాలన్నారు. నాగోబా జాతరలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# అయోధ్యముహూర్తం 84సెకన్లు మాత్రమే

## అప్పడే అనేక శుభకార్యాలకు శ్రీకారం
## పెళ్లిళ్లు..జననాలు,వ్యాపారలకు ముహూరాలు

**అయోధ్య,జనవరి19(మరో ఉదయం):**

అయోధ్యలో శ్రీరాముడికి జనవరి 22వతేదీన ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది.. ఆరోజు మధ్యాహ్నం 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల మధ్య ముహూర్తం ఉంది. అంటే కేవలం 84 సెకన్లు.. అంటే ఒకటిన్నర నిమిషం కూడా లేదు.. కేవలం 84 అంటే 84 సెకన్లు.. ఈ 84 సెకన్లలోనే అయోధ్య శ్రీ రాముడికి ప్రాణ ప్రతిష్ఠ జరగబోతుంది.. ఇది ఎంతో అద్భుతమైన, శుభకరమైన ముహూర్తం అని అంటున్నారు. లేకపోతే అయోధ్యలో రాముడికే ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేస్తారు.. అందుకే ఈ దివ్యమైన.. మంగళమైన ముహూర్తం అని భావిస్తున్నారు జనం.ఈ దివ్యమైన అద్భుతమైన 84 సెకన్లు ఉన్న సమయంలోనే.. ఉత్తర భారతంలోని వేలాది మంది.. ఈ ముహూర్తంలో పిల్లలను కనటానికి రెడీ అవుతున్నారు. ఈ ముహూర్తంలో సిజేరియన్ ఆపరేషన్లు చేయటానికి డాక్టర్లను కోరుతున్నారు. వేలాది మంది పెళ్లిళ్లు చేసుకోవటానికి సిద్ధం అయ్యారు.. ఈ 84 సెకన్లలోనే తమ పిల్లలకు నామకరణాలు చేయటానికి ముహూర్తం పెట్టుకున్నారు. అంతేనా ఈ 84 సెకన్లలోనే షాపులు ఓపెన్ చేసుకుంటున్నారు..కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు.. కొత్త ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధమవుతున్నారంటే.. రాములోరికి ఆ దివ్య ముమూర్తంలో ప్రాణ ప్రతిష్ట చేస్తున్నారంటే.. ఆ 84 సెకన్ల దివ్య ముహూర్తం ఎంత బలమైందో తెలుస్తోంది. అందుకే ఈ ముహూర్త బలాన తమ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్దపడుతున్నారు ప్రజలు.

# ఆనాటి సుప్రీం ధర్మాసనం జడ్జిలకు ప్రత్యేకం

## సుప్రీం తీర్పు ఇచ్చిన జడ్జిలకు
## ఆయోధ్య ఆహ్వానం

**అయోధ్య,జనవరి19(మరో ఉదయం):**

ఈ నెల 22న అట్టహాసంగా జరగబోయే అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి అన్నిరంగాల ప్రముఖులు హాజరుకానున్నారు..తాజాగా రామ మందిరంపై చారిత్రాత్మక తీర్పును ఇచ్చిన ఐదుగురు న్యాయమూర్తులను ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 2019లో అయోధ్య రామమందిర నిర్మాణానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన ఐదుగురు జడ్జీలు అందులో ప్రస్తుత సీజేఐ చంద్రచూడ్, మాజీ సీజేఐ రంజన్ గొగోయ్, ఎస్ ఏ, బాబ్డే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు అశోక్ భూషన్, ఎస్. అబ్దుల్ నాజీర్ ఉన్నారు. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణ ప్రతిష్ఠ జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల మధ్య ముహూర్తం ఉంది. ఇది ఎంతో అద్భుతమైన, శుభకరమైన ముహూర్తం అంట.. లేకపోతే అయోధ్యలో రాముడికే ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేస్తారు.. అందుకే ఈ దివ్యమైన.. మంగళమైన ముహూర్తం అని భావిస్తున్నారు జనం. ఈ ప్రాణప్రతిష్ట ప్రధాని సమక్షంలో జరుగనుండగా అయోధ్య కోసం తీర్పును ఇచ్చిన ఐదుగురు జడ్జిలను ఆహ్వానించారు. అందులో అబ్దుల్ నజీర్ ప్రస్తుతం ఎపి గవర్నర్‌గా ఉన్నారు.

మారో ఉదయం

# అన్నపూరణి చిత్ర వివాదం

# సినిమా వార్తలు

## క్షమాపణలు చెప్పిన నటి నయనతార



లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన 'అన్నపూరణి' సినిమాపై కొద్దిరోజులుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీపై రాముడిని కించపరిచే విధంగా కొన్ని డైలాగ్స్ ఉన్నాయంటూ.. అలాగే లవ్ జిహాద్ ప్రోత్సహించేలా సినిమా ఉందంటూ దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చిత్రం హిందూవుల మనోభావాలను దెబ్బతీసిందని.. తక్షణమే ఈ చిత్రాన్ని ఓటీటీ నుంచి తొలగించి చిత్రయూనిట్ పై చర్యలు తీసుకోవాలంటూ శివసేన మాజీ నేత రమేష్ సోలంకి పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ అన్నపూరణి చిత్రాన్ని తొలగించింది. ఈ క్రమంలో అన్నపూరణి వివాదం పై నటి నయనతార సపందిస్తూ... తాను.. తన టీమ్ ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని అనుకోవడం లేదని..తన సినిమా పై నెలకొన్న వివాదం పై క్షమాపణలు తెలిపింది. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్ స్టాలో జై శ్రీరామ్ అంటూ నోట్ షేర్ చేసింది. జై శ్రీరాం.. గత కొన్ని రోజులుగా నా సినిమా అన్నపూరణి చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై బరువెక్కిన హృదయంతో ఈ ప్రకటన చేస్తున్నాను. అన్నపూరణి సినిమాను కేవలం కమర్షియల్ ఉద్దేశ్యంతో కాకుండా ప్రజల్లోకి మంచి ఆలోచనను తీసుకెళ్లే ప్రయత్నంగా చూశాం. దృఢ సంకల్పంతో పోరాడితే ఏదైనా సాధించవచ్చు అనే ఆలోచనతోనే ఈ సినిమాను చేశాం. కేవలం ఈ మూవీ ద్వారా సానుకూల సందేశాన్ని అందించాలని భావించాము.. కానీ మాకు తెలియకుండానే కొందరి మనసులను గాయపరిచామని తెలిసింది. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం నాకు, నా టీంకు లేదు. దేవుడిపై ఎంతో నమ్మకంతో అన్ని ప్రార్థనా స్థలాలను సందర్శించే నేను ఉద్దేశపూర్వకంగా ఇలా చేసి ఉండను. అంతకు మించి మీ మనోభావాలను ఏ విధంగానైనా గాయపరిచి ఉంటే క్షమించండి. అంటూ పోస్ట్ చేశారు. తమిళనాడులోని బ్రహ్మణ కుటుంబానికి చెందిన అన్నపూరణి .. టాప్ చెఫ్ కావాలనే కలలు కంటుంది. కుటుంబీకులు వ్యతిరేకించినా.. కుటుంబానికి తెలియకుండానే చదువుకుంటుంది. కాలేజీలో నాన్ వెజ్ వండాలంటే సందేహించడంతో ఆమె స్నేహితుడు ఫర్జాన్ రాముడి గురించి ఓ డైలాగ్ చెబుతాడు. అయితే ఈ సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు ఆ డైలాగ్ ఎవరూ పట్టించుకోలేదు. కానీ ఓటీటీలో తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి.

## పుష్ప-2 కూడా అదుర్స్

### ఎక్కడా తగ్గేది లేదన్న రష్మిక



పుష్ప-2 కూడా తగ్గేదే అన్న లెవల్లో ఉంటుందని హీరియన్ రష్మిక మందన్నా అంటునవారు.

ఇండియన్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప2' కూడా ఒకటి. ఈ సినిమా కోసం వరల్డ్ వైడ్ సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి హీరోయిన్ రష్మిక మందన్న అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. రష్మిక 'పుష్ప 2' షూటింగ్ తో బిజీ అయ్యింది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన 'పుష్ప: ది రైజ్' ఏ రేంజ్ లో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ సక్సెస్ అవ్వడంతో దానికి సీక్వెల్ గా రాబోతున్న 'పుష్ప 2'పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మూవీ టీం కూడా అందుకు తగ్గట్లే ఎ÷-లాన్ చేస్తున్నారు. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెట్ తో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. రీసెంట్ గానే జాతర సాంగ్ ని షూట్ చేశారు. ప్రస్తుతం అల్లు అర్జున్ రష్మికలపై పలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలిసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ...పుష్ప2' విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. ఇది చాలా పెద్ద సినిమా. మీ ఎంటర్టైన్మెంట్కు ఎలాంటి ఢోకా లేదు. మీ అంచనాలను రీచ్ అయ్యేందుకు ప్రయత్ని స్తున్నాం. తాజాగా నేను పుష్ప 2లో ఓ సాంగ్ షూట్ ను కంప్లీట్ చేశాను. సాంగ్ ఎంతో అద్భుతంగా వచ్చింది. ఇది ముగింపులేని కథ. ఈ చిత్రం ఎంతో ఆనందాన్ని పంచుతుంది. మంచి సినిమాను అందించేందుకు డైరెక్టర్ సుకుమార్ సార్ ఎంతగానో కష్టపడుతున్నారు. పుష్ప2లో నాపాత్ర మరింత ఆకట్టుకునేలా ఉంటుంది.. అంటూ ఓ ఆంగ్ల మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. దీంతో రష్మిక 'పుష్ప 2' గురించి చేసిన ఈ కామెంట్స్ సినిమాపై అంచనాలను నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్లాయి. కాగా 'పుష్ప: ది రైజ్' లో అల్లు అర్జున్ నటనకుగాను నేషనల్ అవార్డు రావడంతో 'పుష్ప 2' మూవీని పాన్ వరల్డ్ లెవెల్లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అన్ని ప్రాంతీయ భాషలతో పాటు చైనా, జపాన్, రష్యా వంటి దేశాల్లోనూ విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఓటిటిలోకి వచ్చేసిన సలార్

### నెట్‌ఫ్లిక్స్‌లో నేటినుంచి స్ట్రీమింగ్

చాలా కాలం తర్వాత ప్రభాస్ ఖాతాలో మాస్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సినిమా సలార్. ఎన్నో అంచనాల మధ్య గతేడాది డిసెంబర్ 22న విడుదలైన ఈ మూవీ ఊహించని స్థాయిలో సెన్సేషన్ సృష్టించింది. బాహుబలి తర్వాత ఆ రేంజ్ హిట్ అందించిన మూవీ ఇదే కావడం విశేషం. ఈ సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తీసుకువస్తున్నారు మేకర్స్. ఫస్ట్ పార్ట్ విజయంతో.. ఇప్పుడు సెకండ్ పార్ట్ పై మరింత హైప్ పెరిగింది. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు థియేటర్లలో సంచలనం సృష్టించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది. విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్ ఫాంలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందని గతంలోనే అనౌన్స్ చేశారు మేకర్స్. కానీ రిలీజ్ డేట్ మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇక ఇప్పుడు స్ట్రీమింగ్ డేట్ ప్రకటించి ప్రేక్షకులకు సర్ ప్రైజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ఈ సినిమా జనవరి 20 నుంచే స్ట్రీమింగ్ కాబోతుందని తెలిపారు. అంటే మరికొన్ని గంటల్లో ఓటీటీలోకి రాబోతుంది. ఇప్పుడు అభి మానులు, ప్రేక్షకులు ఆనంద పడుతున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఆ తర్వాత హిందీలో ఈ మూవీ రిలీజ్ అవుతుందని తెలుస్తోంది.



## హన్సిక హీరోయిన్‌గా 105 మినిట్స్

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా '105 మినిట్స్'. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడులైన మోషన్ పోస్టర్, థీమ్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో చేసిన పాత్ర గెటప్‌లోనే హన్సిక స్టేజ్ పైకి వచ్చి ఈ ట్రైలర్‌ని విడుదల చేయడం విశేషం. ఒకే పాత్రతో ఒకే షాట్లో చిత్రీకరించబడిన మొట్టమొదటి ప్రయోగాత్మక చిత్రంగా '105 మినిట్స్' సినిమా తెరకెక్కింది. జనవరి 26న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ట్రైలర్ విడుదల సందర్భంగా హీరోయిన్ హన్సిక మాట్లాడుతూ.. 105 మినిట్స్ సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది పూర్తిగా ప్రయోగాత్మక చిత్రం. 34 నిమిషాల షాట్‌ని సింగిల్ టేక్‌లో చేయడం అనేది నాకు ఒక కొత్త అనుభవంలా అనిపించింది. 8 రోజులు రిహార్సల్స్ చేసిన షార్ట్ అది. ఇలాంటి ప్రయోగాలు సినిమాలో ఎన్నో ఉన్నాయి. ఈ మూవీకి నన్ను సెలెక్ట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. జనవరి 26న రిలీజ్ అవుతున్న మా సినిమాను ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. కో ప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ.. నిజంగా నిర్మాత బొమ్మక్ శివ గారికి ఎంతో గట్స్ ఉంటే గాని ఇలాంటి కంటెంట్ యాక్సెప్ట్ చేయడం కష్టం. ఇది ఒక మంచి కంటెంట్ ఉన్న థియేటర్ సినిమా. ప్రస్తుతం ఈ సినిమాని తెలుగులోనే వరల్డ్ వైడ్ రిలీజ్ చేసి తర్వాత డిఫరెంట్ లాంగ్వేజస్‌లో పాన్ ఇండియా లెవెల్‌లో తీసుకొస్తామని అన్నారు. దర్శకుడు రాజు దుస్సా మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా దర్శకత్వం వహిస్తున్న నన్ను నమ్మి, కంటెంట్‌ని నమ్మి ఈ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

Edited,printed,published and Owned by sredharKancham publication.D no.9/20a,main road.yadiki.515408, anantapuram.dist,RNI.Regn.no.Tel tel/2012/40975Email.maroudayamap@gmail.com